నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES




కోదాడలో రోడ్‌షోలో విజయ సంకేతం చూపుతున్న మంత్రి కేటీఆర్, ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నేత శశిధర్‌రెడ్డి

## మరింత అభివృద్ధి కావాలంటే

# మల్లన్న గెలువాలి

**బలహీన వర్గాల అభ్యర్థికి మరోసారి అవకాశం ఇవ్వండి**

వంద కోట్ల నిధులు కాదు.. అడిగినవన్నీ వస్తయ్

మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు కాళేశ్వరం జలాలు వచ్చాయి

12లో..

11 సార్లు అవకాశం ఇచ్చినా కాంగ్రెస్ ఏమీ చేయలేదు

కోదాడలో దొరలు, పెత్తందార్లు ఒక్కటవుతున్నరు.. జాగ్రత్త!

కోదాడ రోడ్ షోలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

పెద్ద ఎత్తున వచ్చిన బీఆర్‌ఎస్ బలగంతో గులాబీమయమైన కోదాడ



కోదాడలో మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్దఎత్తున హాజరైన జనం

'కోదాడలో బొల్లం మల్లన్న గెలిచిన తర్వాత ఎలా ఉన్నది. అంతకుముందు ఎలా ఉన్నది. తెలంగాణలో 11సార్లు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినా ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమీ లేదు. నేడు మీ కండ్ల ముందు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన పనులు కనపడుతున్నయి. ట్యాంక్ బండ్, రోడ్లు, డివైడర్లు, గ్రీనరీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో కోదాడ పట్టణం సుందరంగా మారింది. మళ్లీ మల్లన్న గెలిస్తే ఆయన అడిగినట్లు వంద కోట్ల రూపాయలు, హైటెక్ బస్టాండ్, పాలిటెక్నిక్ కళాశాలతోపాటు ఏదైనా వస్తాయి' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కోదాడలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు మద్దతుగా బుధవారం నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మల్లన్న మీలోంచి వచ్చిన వ్యక్తి అని, బలహీన వర్గాలకు వచ్చిన మరో అవకాశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ బిడ్డను ఓడించడానికి దొరలు, పెత్తందార్లు కుట్రలు పన్నుతున్నారని, ప్రజలు ఆలోచించి అభివృద్ధికి అండగా ఉండాలని కోరారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి డబ్బులు బాగా ఉన్నాయని ఎన్నికల్లో పంచేందుకు వస్తున్నారని, చుట్టపు చూపుగా వచ్చే నాయకులు కావాలో, నిత్యం జనం మధ్య ఉండే మల్లన్న కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. రోడ్ షోకు పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులతో కోదాడ గులాబీమయమైంది.

*– సూర్యాపేట, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)/కోదాడ*



సూర్యాపేటలో కౌన్సిలర్లు గండూరి రాధికారమేశ్, ఎలిమినేటి అభినయ్‌కి గులాబీ కండువా కప్పి తిరిగి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# అభివృద్ధి వైపే సూర్యాపేట జనం

సీఎం కేసీఆర్ హామీలపై అంతటా చర్చ

మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డితోనే ప్రగతి సాధ్యమంటున్న అన్ని వర్గాలు

జగదీశ్‌రెడ్డికి ఉన్నత స్థానంతో పాటు పారిశ్రామిక వాడ, డ్రైపోర్ట్ ఏర్పాటు హామీపై హర్షం

వ్యాపారులు, యువతలో ఉత్సాహం

బీఆర్‌ఎస్‌కు భారీ మెజారిటీ ఖాయమైనట్లేనంటున్న రాజకీయ విశ్లేషకులు

గుంటకండ్లకు భారీ మెజారిటీ వస్తుందంటూ మొదలైన బెట్టింగులు

వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

సొంతగూటికి ఇద్దరు కౌన్సిలర్లు

3లో..

సూర్యాపేటలో మంగళవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభతో నియోజకవర్గ జనం అంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నట్లు స్పష్టమైంది. తొమ్మిదిన్నరేండ్లలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి సభకు లక్ష మందికిపైనే హాజరయ్యారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తే ఆయనకు ఉన్నత స్థానం ఖాయమని సభలో సీఎం కేసీఆర్ స్పష్టం చేయడం, ఐటీహబ్, పారిశ్రామిక వాడ, డ్రైపోర్ట్, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని అనడంతో అందరి దృష్టి అటువైపు మళ్లింది. బీఆర్‌ఎస్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చర్చలు మొదలయ్యాయి. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. బీఆర్‌ఎస్‌కు భారీ మెజారిటీ వస్తుందని బెట్టింగులు కూడా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇక వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బుధవారం 38వ వార్డు, 15వ వార్డు కౌన్సిలర్లు గండూరి రాధికారమేశ్, ఎలిమినేటి అభినయ్ తిరిగి సొంత గూటికి చేరారు.

*– సూర్యాపేట, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)*



నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# బొక్కబోర్లా..

తుస్సుమన్న మల్లికార్జున ఖర్గే మీటింగ్

ఖాళీ కుర్చీలతోనే కొనసాగిన ఖర్గే ప్రసంగం

జనం లేక ప్రసంగానికి ముఖం చాటేసిన కోమటిరెడ్డి

9లో..

బీఆర్‌ఎస్ సభకు దీటుగా అంటూ నవ్వులపాలు

సీఎం కేసీఆర్ మీటింగ్‌కు..ఖర్గే మీటింగ్‌కు పొంతన లేదు

కోమటిరెడ్డి ప్రగల్భాలతో నైరాశ్యంలో కాంగ్రెస్ శ్రేణులు